నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

కోహీర్/న్యాల్‌కల్, ఏప్రిల్ 5: జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం ఉంటుందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్స్‌లో సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా మాజీమంత్రి హరీశ్‌రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, టీఎస్ఐడీసీ మాజీచైర్మన్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం, మాజీఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, భూపాల్ రెడ్డి, గంపా గోవర్ధన్, హన్మంతు షిండే, జాజుల సురేందర్ హాజరవుతారన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చింతల్‌పల్లి ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న మహిళా ఎస్సై నాగలక్ష్మి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 5: విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతదేనని మహిళా ఎస్సై నాగలక్ష్మి పేర్కొన్నారు. తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ 2,3,4 విభాగాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతల్‌పల్లి, కల్బగూర్, అంగడిపేట దత్తత గ్రామాల్లో వారంరోజులుగా నిర్వహించిన వేసవి ప్రత్యేక శిబిరాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా చింతల్‌పల్లి శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగలక్ష్మి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. షీటీం అధికారి సంతోషి మాట్లాడుతూ అమ్మాయిలు ఎక్కడైనా ఇబ్బందులకు గురైతే 100 నెంబర్‌కు డయల్ చేయాలని లేదా షీటీంను సంప్రదించి రక్షణ పొందవచ్చని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మెమోంటోలు, ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, శివదీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలి

గేటెడ్ కమ్యూనిటీ వాసులు నిలిపివేసిన నీటి ట్యాంకర్లు

రామచంద్రాపురం, ఏప్రిల్ 5: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నీటి తరలింపును అరికట్టాలని తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తెల్లాపూర్ మీదుగా వందలసంఖ్యలో నీటి ట్యాంకర్లు వెళ్తున్న విషయాన్ని గమనించిన గేటెడ్ కమ్యూనిటీ వాసులు గురువారం రాత్రి నీటి ట్యాంకర్లను అడ్డుకొని డ్రైవర్లతో వాగ్వివాదానికి దిగారు. పది నిమిషాల వ్యవధిలోనే 60కిపైగా నీటి ట్యాంకర్లు ఆ రూట్‌లో వచ్చాయి. దీంతో వారు నీటిని ఎక్కడ నుంచి ట్యాంకర్లలో నింపుకొని ఎక్కడికి తీసుకువెళ్తున్నారని డ్రైవర్లను ప్రశ్నించారు. దీనికి వాటర్ ట్యాంకర్ల డ్రైవర్ల నుంచి సమాధానం రాలేదు. దీంతో శుక్రవారం టీనా అధ్యక్షుడు రమణ కలెక్టర్ వల్లూరిక్రాంతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నీటిని ట్యాంకర్లలో నింపుతూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి నీటిని ఎక్కడి నుంచి తరలిస్తున్నారో గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎస్‌బీ ఆర్గానిక్స్‌లో శాంపిల్స్ సేకరణ

పరిశ్రమలో శాంపిల్స్ సేకరిస్తున్న ఫోరెన్సిక్ బృందం సభ్యులు

హత్నూర, ఏప్రిల్ 5: హత్నూర మండలం చందాపూర్ శివారులోని ఎస్‌బీ ఆర్గానిక్స్ కెమికల్ పరిశ్రమను శుక్రవారం ఫోరెన్సిక్ నిపుణుల బృందం సందర్శించింది. పరిశ్రమలో జరిగిన పేలుడుకు సంబంధించిన పూర్తి ఆధారాలను బృందం సభ్యులు సేకరించారు. పరిశ్రమలోని కెమికల్స్, రియాక్టర్ ముక్కలు, తదితర వాటిని సేకరించి రిపోర్టు ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు ఫోరెన్సిక్ టీం అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్‌రాజ్ తెలిపారు. వారివెంట జిన్నారం సీఐ సుధీర్‌కుమార్, హత్నూర ఎస్ఐ సుభాష్ ఉన్నారు.

దారిదోపిడీ నిందితుల రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రూపేశ్

కంది, ఏప్రిల్ 5: దారి దోపిడీతోపాటు వ్యక్తి మృతికి కారణమైన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చెన్నూరి రూపేశ్ పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 2న రుద్రారం వెళ్లేందుకు కంది వద్ద ముగ్గురు యువకులు ఆటోఎక్కగా నిందితులు వారిని కత్తితో బెదిరించి డబ్బులు లాక్కొని, ఓ వ్యక్తిని ఆటో నుంచి తోసేయడంతో స్పాట్‌లోనే చనిపోయాడు. నిందితులు హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ ఆటోడ్రైవర్, ఆసిఫ్‌నగర్‌కు చెందిన సయ్యద్ ముదస్సిర్ స్నేహితులు కాగా వీరిద్దరూ ఈనెల 2న ఆటోలో సంగారెడ్డి వైపు వచ్చి తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో కంది సమీపంలోని జమ్‌జమ్ దాబా వద్ద రుద్రారం వెళ్లేందుకు మృతుడైన మోహినుద్దీన్‌తోపాటు మరో ఇద్దరు ఆటోలో ఎక్కారు. కొద్దిదూరం వెళ్లాక కత్తితో బెదిరించి ముగ్గురి వద్ద డబ్బులు తీసుకొని మోహినుద్దీన్‌ను ఆటో నుంచి తోసేయగా అతడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు గాయాలతో బయటపడ్డారు. మరో వ్యక్తిని కత్తితో బెదిరించి రూ.15వేలు లాక్కున్నారు. పోలీసులు గాలింపు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. కత్తి, ఆటో, సెల్‌ఫోన్లు, నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన డీఎస్పీ సత్తయ్య, రూరల్ సీఐ అశోక్, ఎస్ఐ వినయ్ కుమార్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

నీటి సంపులో పడి చిన్నారి మృతి

వీరభద్రనగర్‌లో నీటిసంపులో పడి మృతి చెందిన బాలుడు శివాన్స్

గుమ్మడిదల, ఏప్రిల్ 5: కుక్కపిల్లతో ఆడుకుంటూ రెండున్నరేండ్ల బాలుడు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని బొంతపల్లి పంచాయతీ పరిధిలోని వీరభద్రనగర్ కాలనీలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...వీరభద్రనగర్ కాలనీలో ఉంటున్న నాగరాజు ప్రీతిల కుమారుడు శివాన్స్ గురువారం సాయంత్రం కుక్కపిల్లతో ఆడుకుంటూ ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన సంపులో ప్రమాదవశాత్తు పడ్డాడు. ఇంటి యజమాని సంపు వైపు వెళ్లి చూడగా చిన్నారి సంపులో పడి మృతి చెందినట్లు గుర్తించాడు. వెంటనే దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

జహీరాబాద్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, నాయకులు

బాబూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేశ్

ఆదర్శప్రాయుడు బాబూ జగ్జీవన్‌రామ్

కోహీర్, ఏప్రిల్ 5: సంఘ సంస్కర్త, తొలి ఉపప్రధానిగా చరిత్రలో నిలిచిన బాబూ జగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేశాడని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. దళిత జనోద్ధారణ కోసం ఎంతో కృషి చేశాడన్నారు. కార్యక్రమంలో నారాయణ, వెంకటేశం, భాస్కర్, బండి మోహన్, స్వామిదాస్, అశోక్‌రెడ్డి, రాంచందర్, గౌతం మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శం

సంగారెడ్డి, ఏప్రిల్ 5: అంటరానితనం, అణచివేతకు గురైన దళితుల పక్షాన నిలబడి కులవివక్షపై పోరాడిన తొలి నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా దేశాభివృద్ధి ప్రధాతగా బాబూ జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు.అణగారిన కులాలకు వెన్నెముకగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేసిన మానవతావాది అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నరహరిరెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సింహులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..

జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ బాబూ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, భాస్కర్, రమేశ్, మల్లికార్జున్, రవికృష్ణ, దుర్గేశ్, మహేశ్వర్‌రావు, హెచ్‌డబ్ల్యూవో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

ఆశయ సాధనకు కృషి చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 5: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరి రూపేశ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ఉపప్రధాన మంత్రిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని ఆయన కాంక్షించారని పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి, విద్యుత్ అధికారి మాధవ్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో...

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డీఈవో వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏసీవో లింబాజీ, పాటాన్‌చెరు ఎం ఈవో పీపీ రాథోడ్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడుగుజాడల్లో నడవాలి

పటాన్‌చెరు, ఏప్రిల్ 5: తొలితరం జాతీయ నాయకుడు, జగ్జీవన్‌రామ్ చూపిన బాటలో నడవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌లాంటి దేశభక్తులు పుట్టడం మన అదృష్టం అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో పోరాడిన చరిత్ర ఆయనదన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన ఉత్తమ పరిపాలనాధక్షుడని కొనియాడారు. బలహీనవర్గాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మెట్టు కుమార్‌యాదవ్, విజయ్ కుమార్, అజ్జల్, వెంకటేశ్, శంకర్, అంతిరెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో.....

మ్మడిదల, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు దేశ మాజీ ఉపప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్‌రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గుమ్మడిదల తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాభవాని, రెవెన్యూ సిబ్బందితో కలిసి జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

మునిపల్లి మండలంలో.....

మునిపల్లి, ఏప్రిల్ 5: మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధేరా చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ చిత్రపాటనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించేలా ముందుకు సాగాలన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

నారాయణఖేడ్, ఏప్రిల్ 5: ఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం జగిజవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధానిగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పరమేశ్, నగేశ్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, సంగప్ప, సిద్దు, సురేశ్, రాజు, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, దస్తగిర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ఆర్సీపురంలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

భెల్‌లో నివాళులర్పించిన భెల్ ఈడీ కేబీరాజా, జీఎంలు

రైతు దీక్షను విజయవంతం చేయాలి

అందోల్/పుల్కల్, ఏప్రిల్ 5: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రైతు సమస్యలపై శనివారం జోగిపేటలో నిర్వహించనున్న రైతుదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతుదీక్ష ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ నాయకులు, రైతులు, రైతుసంఘాల నేతలు తరలిరావాలని క్రాంతికిరణ్ పిలుపునిచ్చారు.

ఆశ వర్కర్లకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేత

బొల్లారం, ఏప్రిల్ 5: మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన 13 మంది ఆశ వర్కర్లు ఐదురోజులుగా పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారని వైద్యాధికారి రాధిక తెలిపారు. హెచ్‌బీఎన్‌సీ, హెచ్‌బీవైసీ ప్రక్రియలపై ఆశ వర్కర్లకు జిల్లా వైద్యాధికారులు శిక్షణ శిబిరంలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. హోమ్‌బెస్డ్ న్యూబర్న్ కేర్, హోమ్ బెస్డ్ కేర్ ఫర్ యంగ్ చిల్డ్రన్ వంటి అంశాలపై ఆశ వర్కర్లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందించినట్లు తెలిపారు.

అలరించిన కుస్తీపోటీలు

కోహీర్, ఏప్రిల్ 5: మండలంలోని మల్చెల్మ గ్రామంలో శుక్రవారం హజ్రత్ పీర్ మన్నాన్, హజ్రత్ పీర్ హన్నాన్ సాహెబ్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్సు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటక దితర ప్రాంతాలకు చెందిన మల్లయోధులతో కుస్తీపోటీలు ర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు నిర్వహించిన పోటీలు ఉల్లాసంగా, ఉత్కంఠగా సాగాయి. అంతిమపోరులో సోలాపూర్‌కు చెందిన హనుమంతు పట్టుదలతో తన ప్రత్యర్థి చించోలికి చెందిన రాజేశ్‌పై విజయం సాధించాడు. ఉర్సులో భాగం గా కళాకారులతో కవ్వాళి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో ఉర్సు కమిటీ సభ్యు లు పాల్గొన్నారు.

మల్చెల్మ గ్రామంలో కుస్తీ పోటీలు ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు

గజవాహనంపై వీరభద్రస్వామి దర్శనం

గుమ్మడిదల, ఏప్రిల్ 5: జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని వీరన్నగూడెం బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో స్వామి అమ్మవారితో కలిసి గజవాహన సేవలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, వతనుధారు ఆలేటి జగన్‌మోహన్‌రెడ్డి స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

తెల్లవారుజామున రథోత్సవం

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే స్వామివారు శుక్రవారం తెల్లవారుజామున విమాన రథోత్సవంలో పురవీధుల మీదుగా ఊరేగుతూ దర్శనమివ్వనున్నారు. రథోత్సవ ఏర్పాట్లను ఈవో శశిధర్‌గుప్తా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రమూర్తి, సోమయ్య, ఆలయవతనుధారుల పర్యవేక్షణలో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. వందలాది మంది భక్తులు రథోత్సవాన్ని తిలకించేందుకు తరలిరానున్నట్లు ఈవో తెలిపారు.



గుమ్మడిదల: గజవాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

గుమ్మడిదల,ఏప్రిల్ 5: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లోని ఆమె స్వగృహంలో జడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ రాజశేఖర్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బొల్లారంలో...

బొల్లారం, ఏప్రిల్ 5: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం ఆమెను కలిసి మొక్కను బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

జిన్నారంలో...

జిన్నారం, ఏప్రిల్ 5: నర్సాపూర్ ఎమ్మెల్యే, సునీతారెడ్డి జన్మదిన వేడుకల్లో జిన్నారం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి సునీతారెడ్డిని గజమాల, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అక్షరానికి ఒక కేకుతో పూర్తిపేరుతో భారీ కేకును స్పెషల్‌గా తయారు చేయించి కట్ చేయించారు. అభిమానంతో భారీఎత్తున జన్మదిన వేడుకలు చేసిన శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం బీఆర్ఎస్ నాయకులకు సునీతారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, నీలం మోహన్, శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్‌గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, మంద రమేశ్, రాఘవేందర్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, సత్యనారాయణ, బాల్ రాజ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సునీతారెడ్డికి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

శుభాకాంక్షలు తెలుపుతున్న గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యేకు మొక్కను బహూకరిస్తున్న మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి

బీజేపీ ఎన్నికల ప్రచారం

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 5 : సిద్దిపేట పట్టణంలోని శరభేశ్వర ఆలయం నుంచి బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ నాయకులు ప్రవీణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి రఘునందన్

ఓటర్లతో ప్రతిజ్ఞ

కోహీర్, ఏప్రిల్ 5: మండలంలోని పీచెర్యాగడి తండాలో శుక్రవారం ఓటుహక్కు, ఓటరు నమోదుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పలు శాఖల సిబ్బంది, తండావాసులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ జెండా ఎగురవేయాలి

న్యాల్‌కల్, ఏప్రిల్ 5:మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బీజేపీ జెండాలను ఎగురవేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఓంకార్‌యాదవ్ తెలిపారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో జెండాలను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావాలని సూచించారు.

ఏర్పుల శ్రీనివాస్‌కు డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న శ్రీనివాస్

జిన్నారం, ఏప్రిల్ 5: జిన్నారానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత ఏర్పుల శ్రీనివాస్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. హర్వర్డ్ ఇంటర్నేషనల్ మెడ్వార్ సిటీ, తీలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్ సార్వత్రిక పరిషత్‌లో డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చేస్తున సేవలను గుర్తించి డాక్టరేట్ అందించిన హర్వర్డ్ ఇంటర్నేషనల్ మెడ్వార్ సిటీ, తీలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

తనిఖీల్లో రూ.6 లక్షల నగదు సీజ్

మనూర్, ఏప్రిల్ 5: మండల పరిధిలోని బాధల్‌గావ్ చౌరస్తా వద